రాగం : తాళం : గానం :
రచన : యం. పద్మినీ దేవి సంగీతం : కె. రామాచారి

# 90. వందనం

ప ॥ అతిథిలా వచ్చావు – ఆప్తుడవై పోయావు
ఆత్మీయతా నీకు సుస్వాగతం
అందుకోవోయి – అభినందనం
వందనం నా హృదయ చందనం ॥ వందనం ॥

చ ॥ 1 చిలిపి చూపులు రువ్వి – అలవోకగ నవ్వి
పలకరించకనే – ప్రాణమై పోయావు
అందుకోవోయి అభినందనం
వందనం నా హృదయ చందనం ॥ వందనం ॥

చ ॥ 2 చిరుగాలిలా నన్ను చుట్టావు
తొలి జల్లులా హాయి నిచ్చావు
కలలోన ఎందుకో పలుకరించావు
తెలియని లోకాల తలుపు తెరిచావు
అందుకోవోయి అభినందనం
వందనం నా హృదయ చందనం ॥ వందనం ॥